హైదరాబాద్ వార్త



**వాక్కులున్నాయ్..**

# మోసపోవద్దు

## వస్తువుల కొనుగోలులో కనీస జాగ్రత్తలు తప్పనిసరి




**మార్కెట్‌లో విరివిగా కల్తీవస్తువులు.. తూకాల్లో మోసాలు**

**అడుగడుగునా దగాపడుతున్న వినియోగదారుడు**

**చట్టాలపై అవగాహన ఉంటేనే ముందడుగు**

హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ఉదయం లేవగానే నోట్లోపెట్టుకునే టూత్‌పేస్ట్ నుండి మొదలుకొని.. టీపొడి.. పప్పు నిత్యావసరాలు.. ఇలా ఇతర వస్తువలన్నీ కల్తీమయం. మందులు,పండ్లు హోటల్లో పెట్టే తిండి కూడా కల్తీ పదార్థాలతో తయారవుతున్నదే. ఈకల్తీలతో వినియోగదారుడు ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నాడు. కల్తీ నుండి బడయటపడేందుకు ఏకైక పరిష్కారం దీనిపై అవగాహన పెంచుకోవడమే..ఏది అసలైందో..ఏది నకిలీనో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంది. కల్తీతోపాటు తూకాల్లో మోసాలు సరేసరి. అయితే వినియోగదారులలకు తాము కొనుగోలు చేసే వస్తువులపైన.. వాటి విధివిధానాలపై అవగాహన ఉంటే మోసపోయే అవకాశం ఉండదని పలువరు అభిప్రాయపడుతున్నారు.వినియోగదారుల ఫోరాన్ని వినియోగిచుకొని తాము మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.మోసపోతున్నామని తెలిసినా పట్టించుకోకపోతే ఎప్పుడూ మోసపోవాల్సిందేనని అంటున్నారు. అమెరికాకు చెందిన రాల్స్ నాడార్ కృషి ఫలితంగా 1962లో వినియోగదారులకు హక్కులు ఉనా్నయని నాడు అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు 1973 నుండి ఏటా మార్చి 15న వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాం. మన దేశంలో 1986లో వినియోగదారుల చట్టం అమల్లోకి వచ్చింది. ఈచట్టం రాకముందు వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువు నకిలీదని తేలినా..తాము పొందిన సేవలు నాసీరకంగా ఉన్నాయని భావించినా ఏం చేపలేని పరిస్థితి. ఈక్రమంలో వచ్చిన చట్టం వినియోగదారుల హక్కులను పరిరక్షిసూ్త వస్తోంది. అయితే ఇంకా చాలా మందిలో చట్టంపై అవగాహన లేదు.ఈవినియోగ దారుల చట్టపరిధిలోకి వ్యాపారులు, ఉత్పత్తి సంస్థలు వి క్రయించే ప్రతి వస్తువు వినియోగదారుల చట్టపరిధిలోకి వస్తుంది. బ్యాంకింగ్ ఫైనాన్సింగ్, బీమా, రవాణా, ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్, ఎనర్జీ, లాడ్జింగ్, గృహనిర్మాణం, వినోదంతోపాటు వైద్యసేవలు నర్సింగ్ హోమ్‌లు పలు రకాల సేవలు సైతం ఈచట్టం పరిధిలోకి వస్తాయి. వస్తువుల కొనుగోళ్ల సేవల్లో మోసపోయామని భావిస్తే సదరు వినియోగదారులు అన్ని ఆధారాలతో ఫోరంలో ఫిర్యాదు చేసి 90రోజుల్లో న్యాయం పొందొచ్చు.

**ఫిర్యాదు ఇలా..** వస్తువు కొనగోలు చేసిన నాటి నుండి రెండేళ్లలోపు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం.. కింద కేసు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు స్వీకరించిన ఫోరం 21రోజుల్లోగా ఆరోపణలు ఎదుర్కొం టున్న వ్యాపార సంస్థకు నోటీసులు జారీచేస్తారు. 21రోజుల్లోపు ఆఫిర్యాదుకు విచారణకు అర్హత ఉందా లేదా నిర్ణయిస్తారు. ఫిర్యాదు చేసిన నాటి నుండి 90రోజుల్లోగా వినియోగదారుడికి సత్వర పరికష్కారం సెక్షన్ 27కింద నమోదుచేసి సదరు వినియోగదారుల ఫోరం కమీషన్‌కు చూపించాల్సి ఉంటుంది.

**ఈ ఆధారాలు కచ్చితంగా ఉండాలి..**

ఏదుకాణం, సంస్థలో కొనుగోలు చేసిన బిల్లు,బిల్లులో కొనుగోలు చేసిన వస్తువు లాట్ నెంబర్,ఎంఆర్‌పీ,ఎక్స్‌పైర్ డేట్ ఇలా అన్ని వివరాలు ఉండాలి.బిల్లుపై సంబంధింత వ్యాపారి సంతకం సీలు ఉండేలా చూసుకోవాలి. కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యత పరిమాణంలో మోసం జరిగిందని భావించినప్పుడు అన్ని ఆధారాలను జీరాక్స్ కాపీతో పాటు వినతిపపత్రం ద్వారా వినియోగదారుల ఫోరంలో కేసు నమోదు చేసి న్యాయం పొందవచ్చు.

# ఎన్నికల విధుల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

## అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి ▼ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను అదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ నేపథ్యంలో బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని తనఛాంబర్‌లో హైదరాబాద్ -సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారులు,ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్, ఇతర సిబ్బందికి పోస్టల్‌బ్యాలెట్ అందజేయడం, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ,నిబంధనలు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు తదితర అంశాలపై దిశా, నిర్దేశం చేశారు. ఈసందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటివకే సిబ్బందికి మొదటివిడత శిక్షణ కార్యక్రమంలో ఫారం 12 అందించి, పోస్టల్ బ్యాలెట్‌పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అన్ని వివరాలతో దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ వేసే విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. కావున ఆయా ఏర్పాట్లను వేగవతం చేయాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్‌దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, జిహెచ్ఎంసి ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, ఏఆర్‌వోలు సిబ్బంది పాల్గొన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్, కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి**

**వన్‌టైమ్ సర్వీస్‌ను సద్విని యోగం చేసుకోవాలి: కమిషనర్ రోనాల్డ్‌రోస్**

వన్‌టైమ్ సర్వీస్ (ఒటిఎస్)ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. ఈమేరకు ఓటిఎస్ సర్వీస్‌లోభాగంగా కూకట్‌పల్లి ఐడిపిఎల్ కంపెనీ బకాయి ఉన్న రూ.16కోట్లను చెక్కు రూపేణ కమిషనర్‌కు అందజేశారు. ఈసందర్భంగా బకాయిలు చెల్లించినందుకు కమిషనర్ కృతజ్ఞతలు తెలి పారు. మిగతా ప్రభుత్వ కంపెనీలు, కార్యాల యాలు, ఆస్తిపన్ను బకాయిదారులు అవకాశాన్ని వినియోగించుకుని తమ బకాయిలను వెంటనే చెల్లించాలని 2023-24 సంవత్సరంలో ఇంటిపన్ను బకాయిలను కూడా చెల్లించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు జయరాజ్ కెన్నెడీ, గీత రాధిక, వాల్యువేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, ఐడిపిఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్టు

## చైన్, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్న పోలీసులు



**విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి రాములు**

పేట్‌బషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలో నుండి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పేట్ బషీరాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ రాములు వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా భమిని మండలానికి చెందిన బగ్గు వెంకటరమణ (28)తో పాటు అదే ప్రాంతానికి చెందిన హిమండి సంతోష్ కుమార్ (27)లు గత కొన్నేళ్ల కిందట నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటున్నారు. వెంకటరమణా స్విగ్గిలో పని చేస్తుండగా సంతోష్ కుమార్ ఓ ప్రైవేట్ స్కూల్లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా వారికి వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలవైపు దిగారు. దీనిలో భాగంగానే ఈ నెల 21న అల్వాల్ ప్రాంతానికి బైక్‌పై వచ్చారు. అల్వాల్ లోని వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో మధ్యాహ్నం 1గంటల ప్రాంతంలో రోడ్డుపై నడుచుకుంటూ వెల్తున్న తల్లికూతుర్లను గమనించారు. తల్లి మెడలో ఉన్న రూ.3లక్షల విలువ చేసే 3.7తులాల రెండు బంగారు చైన్‌ను లాక్కొని అక్కడి నుండి పరారయ్యారు. బాధితురాలు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తులో నిందితులు కొంపల్లిలో పట్టుబడ్డారు. వారి వద్ద నుండి చైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**ఓ వృద్ధురాలికి ఫుల్‌గా మద్యం తాగించి..**

**ఒంటిపై ఉన్న బంగారు, వెండి అపహరించిన దంపతులు**

ఓ వృద్ధురాలికి ఫుల్‌గా మద్యం తాగించి, నిర్మానుష్యమైన ప్రాంతానికి తీసుకెళ్ళి ఒంటిపై ఉన్న బంగారు, వెండి అభరణాలతో చెక్కేసిన దంపతులు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ కె.రాములు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ ఫీర్జాదీగూడ ప్రాంతానికి

**మిగతా సిటీ 3వ పేజీలో**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించం**

**సెంట్రల్‌జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్**

**2లో**

# అన్ని రంగాల్లో మోసపోతున్న మాదిగలు


## మందకృష్ణ మాదిగ



**సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ**

సికింద్రాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: మాదిగల భవిష్యత్తు, మనుగడ కోసమే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ శ్రేణుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్‌ల వల్ల మాదిగలు ఎన్నో సంవత్సరాల నుంచి అన్ని రంగాల్లో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉప కులాలు విద్యా, ఆద్యోగ, ఆర్థిక, సమాజిక, రాజకీయపరంగా చాలా కాలంగా మోసానికి, దగా కు గురై వెనుకబడ్డారని, అయితే మాలలు ఎస్సీ రిజర్వేషన్‌ల వల్ల ఎంతో లబ్ది పోందారని వాపోయారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చిత్తశుద్ధితో రాజీలేని పోరాటం చేస్తున్నదని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీకి ముందుకు వచ్చి హామీ ఇవ్వడం వల్ల ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. బిడ్డల భవిషత్తు కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డికి మాదిగ జాతి అన్ని విధాల అండగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ జరుగకపోతే మాదిగ జాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కాంగ్రెస్‌లో నాటి నుంచి నేటి వరకు మాలల రాజకీయ ఆధిపత్యం కొనాగుతుందన్నారు. దీంతో మాదిగలు, మాదిగ ఉపకులాలు రాజకీయంగా, విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ఉద్యమ సమయంలో టీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ వెన్నుద న్నుగా ఉందని, అయితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగదొక్కి అవమానించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయరాదన్నారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షు డు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్పీ నేతలు జానకీ రామయ్య చౌదరి, టీవీ నర్సింహ్మా, రాగటి సత్యం, సోమశేఖర్, డప్పు మల్లికార్జున్, బిక్షపతి, శేఖర్, సతీష్, రాజు, సుజాత, మేఘణ, సీతారామ్, కృష్ణ, సచ్చింద్ర, బీజేపీ నేతలు గిరి, శారద, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ సందడి








**ఉప్పల్ మ్యాచ్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు**

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: నగరంలో ఐపిఎల్ సందడి నెలకొంది. బుధవారం ఉప్పల్‌స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ - ముంబైఇండియన్స్ జట్లు తలపడ్డాయి. ఈనేపథ్యంలో మధాహ్నం నుంచే స్టేడియం వద్ద సందడి నెలకొంది. **సిటీ 3వ పేజీలో**

# కబ్జా చెర నుంచి విడిపించాలి

**రూ.30కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలి**

**బండ్లగూడ కార్పొరేషన్ కార్పొరేటర్ల డిమాండ్**



**బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తున్న కార్పోరేటర్లు**

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ సర్వే నెంబర్ 181.లో ఉన్న రూ.30.కోట్ల విలువ చేసే ఎకరం 7.గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి విడిపించాలని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు డిమాండ్ చేశారు. బుధవారం పలువురు కార్పోరేటర్లు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు మద్దెల ప్రేమ్‌గౌడ్‌లు మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ సర్వే నెంబర్‌లో ఉన్న 2.07ఎకరాల ప్రభుత్వ భూమిలో నూతన కార్పోరేషన్ భవన నిర్మాణం కోసం 12.జూన్ 2020న అప్పటి జిల్లా కలెక్టర్ కేటాయించారని తెలిపారు. ఇందులో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ వాస్తు పేరుతో కేవలం ఎకరం స్థలంలో మున్సిపల్ భవనంను నిర్మించారని, మిగితా ఎకరం 7.గుంటల స్థలంలో ఆయన బంధువు అయిన జగదీష్‌గౌడ్ వెంచర్ కోసం రోడ్డుగా మారుస్తున్నారని ఆరోపించారు. అసలు ఆ వెంచర్‌కు కార్పోరేషన్ నుంచి ఎలాంటి అనుమతే లేదని, ఇంత పెద్ద ఎత్తున అనుమతి లేని వెంచర్‌లో నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మిన్నకున్నారని ప్రశ్నించారు. 4,500.గజాల స్థలంలో 30.నిర్మాణాలు జరుపుతున్నారని, వాటికి అనుమతి లేదని, ఈ వెంచర్ యజమానికి, బిల్డర్లకు లబ్ది చేకూరేలా మాజీ మేయర్ ప్రభుత్వ స్థలంలో నుంచి రోడ్డు వేసుకునేలా చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఆ వెంచర్‌కు వెనుకాల నుంచి రోడ్డు ఉందని, ఆ రోడ్డు నుంచి వెళితే గజం ధర తక్కువ పలుకుతుందని, దీనికి మేయిన్ రోడ్డు నుంచి దారి ఇస్తామని చెప్పడం వలన అధిక ధరకు ప్లాట్లు విక్రయించుకున్నారన్నారు. సుమారు 800.గజాల ప్రభుత్వ స్థలంను జగదీశ్వర్ గౌడ్ కబ్జా చేస్తుంటే మున్సిపల్ అధికారులు ఎందుకు మిన్నకున్నారని ప్రశ్నించారు. అప్పట్లో మండల సర్వేయర్ 2.ఎకరాల 7.గుంటల స్థలం హద్దులను తెలుపుతూ ముగ్గు వేసి మున్సిపల్ అధికారులకు అప్పగించారన్నారు. కార్పోరేషన్ డిఇ యాదయ్య సంఘటనా స్థలానికి వచ్చి మాకు టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎక్కడి వరకు చూపించారో అక్కడి వరకే బిల్డింగ్ నిర్మించామని, గతంలో సర్వేయర్ ఇక్కడి వరకు హద్దులు చూపించాడని తెలిపారు. ఈ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ గండిపేట మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామని, త్వరలోనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, ఇక్కడ ఒక్క గజం కూడా కబ్జా కాకుండా కాపాడి తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, భూపాల్‌గౌడ్, అస్లాం, రాము, ప్రశాంత్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు గోపాల్, నరేందర్, నరేందర్‌రెడ్డి, ఖాజా, టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల్లో..

# ప్రజా ప్రతినిధులకు మినహాయింపా..?

## బాధ్యాతయుతమైన పదవుల్లో ఉంటూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

## అక్రమాలపై చర్యలు తీసుకుంటాం: కమిషనర్ సత్యనారాయణరావు

దుండిగల్, మార్చి 27 ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల్లో ప్రజాప్రతినిధులకు ప్రత్యేక మినహాయింపు ఏమైనా ఉందా అంటే.. మున్సిపల్ అధికారుల తీరుతో అవుననే తెలుస్తుంది. నిబంధనల్లో కాసింత తప్పిన సామాన్య ప్రజల నడ్డి విరిచే అధికారగణం.. నిబంధనలు ఏమాత్రం లెక్కచేయకుండా ప్రజాప్రతినిధులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టక పోవడమే ఇందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. బాధ్యాత యుత మైన పదవుల్లో ఉంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయాన్ని తమ ఖాతాలో వేసుకుంటున్నారు. అక్రమాలు వెలుగులోకి వచ్చిన అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం వెనుక పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లికి చెందిన ఓ కౌన్సిలర్‌కు ప్రభుత్వ నిబంధనలతో ఏమాత్రం పనిలేదు. తాను నిర్మాణం చేపడితే అటువైపు కన్నెత్తి చూడకూడదని అధికారులకు హుకుం జారీ చేసినట్లు తెలుస్తుంది. అదికాక తమ బంధువులు పేర్లు చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగిస్తున్నారు. అభివృద్ధి, మున్సిపల్ చట్టం, ప్రభుత్వ నిబంధనలు అనే పదాలు సహించని ఆయన అక్రమం అనే పదాన్ని అనునిత్యం జపిస్తుంటారు. గతంలో ఓ వివాదస్పద స్థలంలో నిర్మాణం చేపడితే కోర్టు మొట్టికాయలు వేసిన ఏమాత్రం మార్పు రాకపోగా పాత పద్ధతినే అవలంబించడం ఒక్క ఆయనకే చెల్లుతుంది. భౌరంపేట పరిధిలోని ఆయన కార్యాలయం సైతం అనుమతులు లేకుండా నిర్మించడంతో పాటు ఇటీవల టెక్‌మహీంద్రా సమీపంలో అక్రమంగా మరో భారీషెడ్డు నిర్మించిన ఎటువంటి చర్యలు లేవు.

**అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏమిటో**

ఓ కౌన్సిలర్ నిబంధనలు ఉల్లఘించి నిర్మాణాలు చేపడుతున్నట్లు మున్సిపల్ అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. అక్రమాలు వెలుగులోకి వచ్చిన అధికారులు చర్యలు చేపట్టకపోగా కౌన్సిలర్ అక్రమాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే స్థానికంగా విమర్శలు ఉన్నాయి. అక్రమాలు ఏమాత్రం సహించబోమని పేర్కొంటున్న అధికారగణం కౌన్సిలర్ అక్రమ నిర్మాణాల జోలికి వెళ్ళకపోవడం స్థానికంగా వినిపిస్తున్న విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమాలపై చర్యలు చేపట్టకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తుంది.



**ఓ కౌన్సిలర్‌కు చెందిన అనుమతుల్లేని భారీ షెడ్డు**

**అక్రమాలపై చర్యలు చేపడుతాం: కమిషనర్ సత్యనారాయణరావు**

కౌన్సిలర్ అక్రమ నిర్మాణాల విషయమై కమీషనర్ సత్యనారాయణరావును వివరణ కోరగా ఈవిధంగా స్పందించారు. ప్రభుత్వ నిబంధనల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు అనే తేడా ఉండదు. ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం నడవాల్సిందే. కౌన్సిలర్ నిర్మాణంకు సంబంధించి పరిశీలిస్తాము. అనుమతులు లేకపోయిన నిబం ధనలు ఉల్లఘించిన మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు చేపడు తాము. మేము ఎవరికి అనుకూలంగా వ్యవహరించం.. ప్రజలకు జవాబుదారీతనం తో పని చేస్తున్నాము. నిర్మాణాలు సమగ్రంగా పరిశీలించిన తప్పని సరిగా చర్యలు తీసుకుంటాము.



సిఐ



ఎస్ఐ

# సిఐ, ఎస్ఐ, కానిస్టేబుల్ సస్పెండ్

చాంద్రాయణగుట్ట, మార్చి 27 ప్రభాత వార్త : చాంద్రాయణగుట్టకు చెందిన ఓ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ ఇంటి ముందు నలుగురు సిఆర్‌ఫిఎఫ్ కానిస్టేబుళ్లు మూత్ర విసర్జన చేసి దాడి చేసిన కేసులో బండ్లగూడ పోలీసులు నిర్లక్ష్యం వహించినందుకు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బండ్లగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాకీర్ అలీ,ఎస్ఐ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ రమేష్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జనవరి నెలలో చాంద్రాయణగుట్ట సిర్‌పిఎఫ్ చెందిన నలుగురు కానిస్టేబుళ్లు మరో రిటైర్డ్ సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ ఇంటి ముందు పార్కింగ్ చేసిన స్థలంలో మూత్ర విసర్జన చేయటానికి ప్రయత్నించగా రిటైర్డ్ కానిస్టేబుల్ అడ్డుకున్నాడు. ఈ సంఘటనలో నలుగురు జవాన్లు కలిసి రిటైర్డ్ కానిస్టేబుల్‌తో పాటు అతని భార్యపై దాడి చేశారు.దంపతులు దాడి చేసిన విషయాన్ని బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బండ్లగూడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు.కాగా కొద్ది రోజుల క్రితం పెండింగ్‌లో ఉన్న కేసు విషయం గురించి అడగానికి పోలీస్ స్టేషన్‌కు రిటైర్డ్ కానిస్టేబుల్ అతని భార్య వెళ్లారు.

**మిగతా సిటీ 3వ పేజీలో**

## మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుంటాం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త: తెలంగాణ భవన్‌లో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమం 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలబడ్డారని పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరైతే తోడుగా ఉంటారో వారిని ఎప్పటికీ మర్చిపోమని తిరిగి మళ్ళీ అఖండ మెజార్టీతో బిఆర్‌ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సహకరించకున్న కూడా మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్న ఉద్దేశ్యంతో సంకల్పించుకున్నానని చెప్పారు. అలాగే ఏడు నియోజకవర్గాల్లో అందరూ ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు, నాయకలు కృషిచేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ట్రేడ్ యూనియన్



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

పేట్ బషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ఈ నెల 19 తేదీన రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇసుక ధరలు పెరిగిన సందర్భంగా కార్మికులకు పనలు లేకుండా పోయాయని, కార్మికులు ఇబ్బంది పడుతున్నారని విన్నవించుకోవడం జరిగింది. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇసుక రేట్లను తగ్గించినందుకు సభ్యుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యూనియన్ వ్యవస్థాపక, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.చిన్నారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఆదాం బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ఆంజనీయులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.మధుసుధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.నగేశ్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు పి.సంపత్‌రెడ్డి, కార్మికులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన కంటోన్మెంట్ బిఆర్‌ఎస్ శ్రేణులు



కంటోన్మెంట్ నుంచి తెలంగాణ భవన్‌కు తరలివెళ్తున్న బిఆర్‌ఎస్ శ్రేణులు నివేదిత, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, మార్చి 27 ప్రభాతవార్త: లోక్ సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం తెలంగాణ భవన్‌లో తలపెట్టిన మల్కాజిగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశానికి 5వ వార్డులోని గృహలక్ష్మి కాలనీ, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత నివాసం నుంచి బిఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ ర్యాలీని బిఆర్‌ఎస్ నాయకురాలు దివంగత లాస్య అక్క నివేదిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు బి.నారాయణ, చొల్లేటి రమేశ్, పెంట శ్రీహరి, వాజీద్, భాస్కర ముదిరాజ్, ఖదీర్‌వన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్ధికి తోడ్పడే కాంగ్రెస్‌కే జాతీయ బిసిదళ్ మద్దతు

**జాతీయ బిసిదళ్ జాతీయాధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి**



నరేందర్‌రెడ్డికి తమ మద్దతులేఖను అందజేస్తున్న కుమారస్వామి, నారాయణ, సింహాద్రి, సాయియాదవ్, కులసంఘాలు

నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : బిసిలకు అండగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీకే త్వరలో జరుగబోయే లోక్ సభలో ఎన్నికల్లో జాతీయ బిసిదళ్, అనుబంధ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని జాతీయ బిసిదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం బిసిదళ్ వివిధ విభాగాల నాయకుల బృందం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి మద్దతు ప్రకటిస్తూ లేఖను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమేర్పడిన వందరోజులలోపే బిసిలకు 17 కార్పొరేట్‌లను ఏర్పాటు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. పార్టీ హామీ మేరకు సామాజిక ఆర్థిక కులగణనకు ముందుకువచ్చి ఉత్తర్వులు జారీచేయడం, భవిష్యత్తులో బిసిలకు అన్నిరంగాలలో మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలపడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. వేంనరేందర్‌రెడ్డిని కలిసిన బృందంలో గాంధీనారాయణ, సింహాద్రి, వెంకటరమణ, రాజారాం, సాయియాదవ్, మహిళా కార్మిక విభాగాల అధ్యక్షులు, వివిధ కులసంఘాల ప్రతినిధులున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించం

**సెంట్రల్‌జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్**



ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న డీసీపీ అక్షాన్స్ యాదవ్

ముషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్స్ యాదవ్ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భోలక్‌పూర్‌లో సీఐఎస్‌ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇందిరానగర్ బొంతల బస్తీ, గుల్షన్‌నగర్, పద్మశాలికాలనీ, సుప్రీం హోటల్ తదితర సమస్యాత్మక ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజలెవరూ ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వ్యక్తులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తెలిపారు. రౌడీ షీటర్లు, మత ఘర్షణలకు పాల్పడే వారిని ఎన్నికల సమయంలో బైండోవర్ చేస్తామని, వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామని, వారిని ఎప్పుడు పోలీస్‌స్టేషన్‌కు పిలిచినా రావాలని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో అడిషనల్ డీసీపీ ఆనంద్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ నిరంజన్, చిక్కడపల్లి ఎస్‌హెచ్‌ఓ సీతయ్య మరియు ఎస్ఐలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

**వి.టి విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు ఆహ్వానం అందజేత**



జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

అత్తాపూర్ మార్చి27,ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని రాజేంద్ర నగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్వర్గీయ తులసిరామ్ తనయుడు వి.టి విజయ్ కుమార్,నూతన డైరీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లను రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 5న ఆరంఘర్ చౌరస్తాలో నిర్వహించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రావాలని ఆహ్వానపత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ,కార్యవర్గం పచ్చ నర్సింగ్ రావు,పోయిల జీవన్ దాస్ ,కోరని దయానంద్ ,టీఆర్ శ్రీరాములు,ఎడ్లకాడి సూర్యం,గోల్కొండ రాజ్ కుమార్,ప్రేతమ్ రాజ్,ఉపేందర్, సుమన్,చంద్రశేఖర్,పంబాల రాజు,బాబు రావు,రమేష్,గౌతమ్,తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న సమాజ సేవా ట్రస్ట్ ప్రతినిధులు

## పేదలకు సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అడ్డగుట్ట, మార్చి 27 ప్రభాతవార్త: పేద ప్రజల కోసం నిరంతరం పలుసేవా కార్యక్రమాలు చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శ్రీనివాస్ సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల ఏప్రిల్ 10 నుంచి డివిజన్ బి.కె.గూడ పార్కు వద్ద నిర్వహించ తలపెట్టనున్న ఉచిత భోజనం, చలివేంద్ర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని బుధవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ట్రస్ట్ ప్రతినిధులు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీలు పార్థసారధి, క్రిష్ణారెడ్డి, క్రిష్ణదేవ్ గౌడ్ అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాటక సమితి ఎవ్వరిదీ పాపం? నాటిక ప్రదర్శన



నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏజి ఆఫీసు, హైదరాబాద్ వారిచే బుధవారం మధ్యాహ్నం ఆఫీసులోని ఆరుబయలు రంగస్థల వేదికలో ఎవ్వరిదీ పాపం? నాటిక అద్భుతంగా ప్రదర్శించారు. నందిరాజు పద్మలతా జయరాం రచన, మంజునాథ్ దర్శకత్వంలో రూపొందిన ఒక ఫ్లాట్‌లో నివశిస్తూ హత్యకు గురైన ఒంటరి మహిళచుట్టూ అల్లబడిన ఈ కథాంశం ఒక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రంగంలోకి దిగి అనుమానితులందరినీ విచారించి కేసును ఛేదంచి నేరస్తుడిని అరెస్టు చేయడం ఈ నాటిక ముగుస్తుంది. ఇందులో మంజునాథ, రామకృష్ణ, వరలక్ష్మి, సుధారాణి, పద్మలతా, కృష్ణంరాజు, శంకర్, ప్రేమ్‌కుమార్, వాసు దేవన్ అద్భుతంగా నటించి విచ్చేసిన ఆఫీసు ఏజీలు, డిఏజిలు ఉద్యోగుల ప్రశంసలందుకున్నారు. ప్రదర్శనానంతరం నటీనటులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి క్రైస్తవ సోదరుల మద్దతు



కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ నుండి ముఖ్య నాయకులు క్రిస్టియన్ సోదరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, అనిల్‌రెడ్డి, మల్లేష్, ఇశ్రాయిల్, సత్యరాజు, శామ్యూల్, నాగభూషణం, ఫరూఖ్, నాగరాజు, కేబుల్ సాయి, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీలేని ఆహార పదార్థాలను అందించి అవార్డులు పొందడం అభినందనీయం

**మానవ హక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య**

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: ప్రజలకు విశేషంగా సేవలందిస్తున్న గుర్తించి సత్కరించుకోవడం మంచి సంప్రదాయమని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ పూర్వ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యపన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన అవసరాలను గుర్తించి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి యశోధా ఆర్గానిక్స్ సంస్థ అధినేత జి.అశోక్‌కుమార్‌కు ఇన్నోవేటివ్ బిజినెస్ అవార్డు' అందించి సత్కరించే కార్యక్రమం జరిగింది. దికనెక్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథులుగా జి.చంద్రయ్య,జయేష్‌రంజన్‌లు హాజరై సత్కరించారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బాగ్‌లింగంపల్లిలో గానుగ నూనెలు, ఆర్గానిక్ సిరిధాన్యాలు, పప్పులు తదితర వస్తూవులను సరసమైన ధరలకు విక్రయిస్తున్నందుకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఆహారపదార్థాలు కల్తీ లేకుండా అందించాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహించి, అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కల్తీలేని ఆహారపదార్థాలను విక్రయిస్తూ తమ సేవలను విస్తృతం చేస్తామన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకను కలిగి ఉద్యోగవకాశాలను సాధించాలి

చిక్కడపల్లి,మార్చి 27ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో బుధవారం 'మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 10కిపైగా కంపెనీలు రిలయెన్స్, రామ్‌గ్రూప్, లీమ్‌లీజ్, జీవికె, 24/7 తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని 250 మంది విద్యార్థుల ప్రతిభ ఆధారంగా 70 మంది విద్యార్థులను ఎంపిక చేయడంతో అర్హత సాధించారు. ఈ మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం రిషికాంత్ మాట్లాడుతూ ఇలాంటి ఉద్యోగ నియామకాల ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి వీలుంటుందన్నారు

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**మహేష్‌కుమార్‌గౌడ్‌కు బైరి వెంకటేశం మోచి వినతి**



మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న బైరి వెంకటేశం తదితరులు

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్‌మోచి మాట్లాడుతూ దళితుల్లో అత్యవంత వెనకబడ్డ ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గత పదేళ్లుగా అనేక పోరాటాలు చేయడం వల్ల కాంగ్రెస్‌పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని ఈనేపథయంలోనే ఉపకులాలన్నీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి విజయంలో కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. అయితే ఇటీవల జరిగిన క్యాబినేట్ సమావేశంలో వివిధ కులాల అభివృద్ధికి కార్పొరేషన్లు ప్రకటించినప్పటికీ అందులో మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా దళితుల్లో మాల,మాదిగ, ఉపకులాలకు మూడు కార్పొరేషన్లు కాకుండా మళ్ళీ ఉమ్మడిగా ఒకే ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఉపకులాలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సింగ్ మోరే మాంగ్, మహేందర్ దుర్గే, మహార్, సిరిపాటి వేణు బుడగజంగం తదితరులు పాల్గొన్నారు.

## హిందూవులపై దాడులు జరిగితే సహించేది లేదు



వాల్‌పోస్టర్స్, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి విచ్చిన తరువాత హిందువులపై దాడులు పెరిగిపోయాయని, ఈ దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బజరంగ్‌దళ్ హెచ్చ రించింది. రాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముస్లిం సంతుష్టీకరణ చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గోడ్డలిపెట్టువంటిదని బజరంగ్‌దళ్ ఆరోపించింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు బజరంగ్‌దల్ సిద్ధంగా ఉందని, మత మార్పిడి, లవ్ జిహాద్, దేవదాయ భూములు కబ్జా తదితర విషయాల్లో హిందువులపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెంగిచెర్ల పిట్టల బస్తీలో గిరిజనులపై దాడికి పాల్పడిన ముస్లిం ముకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని పోలీసులు కాపాడేందుకు పోలీసులు కుట్ర పన్నుతున్నారని, బాధితులను రిమాండ్ చేసి, దోషులను వదిలిపెట్టడం దుర్మార్గమన్నారు.

**23న వీర హనుమాన్ విజయయాత్ర..** హనుమాన్ జన్మోత్సవంను పురస్కరించుకుని ఏప్రిల్ 23వ తేదీన భాగ్యనగరంలో 'విజయ యాత్ర' పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ మేరకు వారు ఈ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జగదీశ్వర్, పగుడాకుల బాలస్వామి, వీరేశలింగం పాల్గొన్నారు.

## డీడీఎంఎస్ కోఫేమ్‌లో మీడియా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



వివరాలను వెల్లడిస్తున్న డా.రమా ప్రభ తదితరులు

తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త : ఉస్మానియా క్యాంపస్‌లోని దుర్గా బాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ (డీడీఎంఎస్ కోఫేమ్)లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డా. రమాప్రభ పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన సమావేశంలో రమాప్రభ మాట్లాడుతూ న్యూస్ రీడింగ్, వాయిస్ ఓవర్, డబ్బింగ్, యాక్టింగ్ తధితర అంశాల్లో సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సుల తరగతులను వచ్చేనెల 5వ తేది నుంచి నిర్వస్తున్నట్లు చెప్పారు. ఆరు వారాల ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 1వ తేది చివరి రోజు అని తెలిపారు. ఇప్పటి వరకు కళాశాలల్లో అనేక బ్యాచుల్లో కోర్సులు నిర్వహించగా వారిలో అనేక మంది మంది ఉన్నత స్థానాల్లో సెటిలయ్యారని చెప్పారు. దాదాపు 28 బ్యాచ్‌లు నిర్వహించిన ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఈ కోర్సులను తిరిగి ప్రారంబిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీఎల్‌డి భవాని, ప్రిన్సిపల్ ఉషా జ్యోతిర్మణి తధితరులు పాల్గొన్నారు.



జెసిబితో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

## రోడ్డు ఆక్రమణల తొలగింపు

దుండిగల్, మార్చి 27 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ 26వార్డు పరిధిలోని ప్రణీత్ నేచర్ కాలనీలో 60 ఫీట్ల రహదారి ఆక్రమణకు గురైంది. కొందరూ వ్యక్తులు రహదారిని ఆక్రమించి షెట్టర్లతో కూడిన మూడు గదులను నిర్మించారు. ఈవిషయమై మున్సిపల్ అధికారులకు స్థానికుల నుండి ఫిర్యాదులు అందడంతో టిపివో సంజున బుధవారం సదరు రహదారిని సందర్శించారు. ఆక్రమణలు జరిగినట్లు గుర్తించిన టిపివో వాటిని జెసిబి సహాయంతో నేలమట్టం చేయించారు. మరో సారి ఇటువంటి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణాలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

**ఏఐఎంఈపి వ్యవస్థాపకురాలు నౌహీరాషేక్**




సమావవేశంలో మాట్లాడుతున్న నౌహీరా షేక్, జాన్ మస్క్

హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికలల్లో తెలంగాణలోని అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తున్నట్లు ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ (ఏఐఎంఈపి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు నౌహీరా షేక్ ప్రకటించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జాన్ మస్క్‌తో కలిసి అభ్యర్థుల తొలిజాబితా విడుదల చేశారు. ఈసందర్భంగా నౌహీరాషేక్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్నాని.. అలాగే చేవెళ్ల నుంచి ఇమామ్ హుస్సేన్, వరంగల్ నుంచి నవ్య, ఖమ్మం నుంచి శ్యాముల్, మెదక్‌నుంచి రాంచందర్‌లు బరిలో ఉంటారని తెలిపారు. మతాలకుఅతీతంగా ఆధ్యాత్మిక చింతనలో కొనసాగుతున్న వ్యక్తులకు పార్టీనుంచి టికెట్లు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇతర పార్టీల లాగా ప్రజలను మభ్యపెట్టబోమని ఎన్నికల కమిషన్ పరిమితిలోనే అభ్యర్థులు ఖర్చుచేస్తూ ప్రజల్లోకి వెళ్తామని చెప్పారు. సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తిపలికి ప్రత్యామ్నాయ పార్టీలకు అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థిస్తామని ఆమె పేర్కొన్నారు.

## మల్కాజిగిరిలో ఈటెల విజయం తథ్యం: ఆర్‌కె

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘన విజయం సాధిస్తారని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ దీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం ఏర్పాటు చేసిన వాహనాలను, ప్రచార రథాలను బుధవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకులోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు. ఇందులో మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కూడా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరి సంగరావ్, విజయానంద్, సతీష్, విజయ్ యాదవ్, రాజమల్లేశ్, టోపీ శంకర్, అజయ్ గౌడ్, ప్రశాంత్, శంకర్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## డిఓ హోదాకే వన్నె తెచ్చారు : అధికారుల కితాబు




ఎల్‌ఐసి సిబి-1లో పదవీ విరమణ పొందిన డెవలప్‌మెంట్ ఆఫీసర్ చిల్లెర శివకుమార్‌ను సన్మానిస్తున్న ఎల్‌ఐసి అధికారులు, ఉద్యోగులు

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : హైదరాబాద్ డివిజన్ పరిధిలోని సిబీ-1 ఎల్‌ఐసి శాఖలో 30.ఏళ్లుగా డెవలప్‌మెంట్ అధికారిగా పని చేసిన చిల్లెర శివకుమార్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం ఎల్‌ఐసి ఉద్యోగులు, సిబ్బంది, ఏజెంట్లు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. 30.ఏళ్ల నుంచి ఎల్‌ఐసి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తన ప్రవర్తనతో డిఓ హోదాకే వన్నె తెచ్చారని పలువురు అధికారులు, ఉద్యోగులు కితాబునిచ్చారు. ఎంతటి కష్టతరమైన పనిని అప్పగించిన ఓర్పు, నేర్పులతో ఉత్తమ ఫలితాలను రాబట్టారని గుర్తు చేసుకున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయనతో అనుబంధం ఉన్న ఉద్యోగులు, ఏజెంట్లు ఎల్‌ఐసిలో తమ ఎదుగుదలకు శివకుమార్ సహకరించిన తీరును గుర్తు చేసుకొని, ఇక నుంచి ఆయన సేవలు కోల్పోతున్నామని కంటతడి పెట్టుకున్నారు. గురువుగా, స్నేహితుడిగా, తమ సొంత కుటుంబ సభ్యుడిలా, సోదరుడిలా నిస్వార్థంగా మా ఆర్థికాభివృద్ధికి ఇన్నాళ్లు సహకరించిన డిఓ ఇక అందుబాటులో ఉండడం లేదని తెలిసి చాలా మంది ఏజెంట్లు బాధపడ్డారు. వందలాది మందికి మేలు చేసిన శివకుమార్ శేష జీవితం ఆనందమయంగా సాగాలని ఎల్‌ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి సిబి-1 సీనియర్ బ్రాంచి మేనేజర్ సుధాకర్, ఏబిఎం శ్రీనివాస్, ఉద్యోగులు సుధా గిరిధర్‌లాల్, శ్రీనివాస్, శారదా, బాలయ్య యాదవ్, సీనియర్ ఏజెంట్లు రాజారెడ్డి, శ్రీరాంశ్రీనివాస్, చంద్రమౌళి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నటుడు దర్శకుడు రచయిత ఖలీమ్ అజాద్‌కు

**తెలుగు విశ్వవిద్యాలయ యువపురస్కారం : విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు**

నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ రంగస్థల నటుడు, యువదర్శకుడు, రచయిత, సాంకేతిక నిపుణుడు మహ్మద్ అబ్దుల్ ఖలీమ్ అజాద్‌కు ఈయేడాదికిగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక యువరంగస్థల పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తెలిపారు. ఈమేరకు బుధవారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వదద్దనున్న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రంగస్థల కళలశాఖ జె.ఎల్.నరసింహారావు పేరిట నెలకొల్పిన యువపురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిషన్‌రావు ఖలీమ్ అజాద్‌ను ఘనంగా శాలువా సత్కరించి, యువపురస్కారంతోపాటు 10,116 రూపాయల నగదును అందజేసి ప్రసంగించారు. ఈనాటి పురస్కార గ్రహీత ఖలీమ్ జెఎల్‌శ్రీఎన్ నరసింహారావును స్ఫూర్తిగా తీసుకొని తెలుగు నాటకరంగంలో తనకంటూ ప్రత్యేక కీర్తిని పొందాలని శుభాశీస్సులందజేశారు. విశ్వవిద్యాలయ లలితకళాపీఠం అధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు అధ్యక్షోపన్యాసంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నార్వేకి చెందిన ప్రసిద్ధ నాటకరచయిత జాన్ ఫోస్సె అందించిన సందేశాన్ని చదివి వినిపించారు. రంగస్థల కళలశాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా. బిహెచ్.పద్మప్రియ రంగస్థల యువపురస్కారాలపై నివేదికను సమర్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆంథోనీరాజ్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



వేం.నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న సాయిబాబా

## కళామూర్తుల నిక్షిప్త ప్రాంగణం పునరుద్ధరించాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ముషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ట్యాంక్‌బండ్‌పై ఉన్న తెలుగు వెలుగుల కళామూర్తుల నిక్షిప్త ప్రాంగణంను పునరుద్ధరించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం.నరేందర్‌రెడ్డిని కలసి ఆయన వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుభాష కోసం ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. అందులోభాగంగా తెలుగువారి కీర్తి ప్రతిష్టలు చిరస్మరణీయంగా నిలిచిపోవాలనే సదుద్దేశ్యంతో ట్యాంక్‌బండ్‌పై నిర్మించిన తెలుగువెలుగుల కళామూర్తుల నిక్షిప్త ప్రాంగణం ఈరోజు శిధిలావస్థకు చేరకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు శ్యాం సుందర్, కప్ప కృష్ణాగౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



నిజాంపేట్, మార్చి 27, ప్రభాతవార్తబి నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 24 డివిజన్ సాయి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున, వారి మిత్రులు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రహీంభాయ్, సంతోష్, శేఖర్, కార్తిక్, ముక్తార్, శీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరికలు

నిజాంపేట్, మార్చి 27, ప్రభాతవార్తకుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ 22వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్, 3వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు షేక్ రఫియాబేగం ఆధ్వర్యంలో బుధవారం 3వ డివిజన్ వాసులు జి.లోకనాథ్, టి.శాంతి స్వరూప్, ఎం.రాము, ఏ.వేణు మాధవ్‌రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## న్యాయవ్యవస్థలో మార్పులు రావాలి

**బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షులు భూపాల్‌గౌడ్**

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: భారతీయ న్యాయవ్యవస్థలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆల్‌ఇండియా బ్యాక్‌వరడ్డ పీపుల్స్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయడంలో న్యాయవ్యవస్థలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో ఓటున్ల డబ్బు పెట్టి కొనడం, అమ్మడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతుందన్నారు. ఈనేపథ్యంలో ఓట్లు కొన్నవారి ఎన్నికను రద్దు చేయాలని, క్రిమినల్ బ్యాక్‌రౌండ్ ఉన్న వారిని శిక్షించాలని 140 కోటన్ల మంది భారతీయుల పక్షాన సుప్రీంకోర్టులో ఫిల్ వేశానన్నారు. అయినప్పటికీ న్యాయవ్యవస్థలనుంచి ఎలాంటి స్పందన లభించడం లేదన్నారు.

## రోహిన్‌రెడ్డిని కలిసి తొలుపునూరి కృష్ణగౌడ్



హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: బిఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తొలుపునూరి కృష్ణగౌడ్ కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా రోహిన్‌రెడ్డి ఆయనకు పలు సూచనలు చేశారు. పార్టీకోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శిఖర ప్రతిష, కుంభాభిషేక మహోత్సవాలు

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: అన్నమాచార్య, శ్రీవేంకటేశ్వరస్వామి ఒకే గర్భాలయంలో వెలసిన అన్నమయ్యపురంలోని విశిష్ట దేవాలయం శిఖర ప్రతిష, కుంభాభిషేక మహోత్సవాలు మార్చి 31వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిరన్వహించబోతున్నట్లు అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాకురాలు, అన్నమయ్య పద కోకిల,పద్మశ్రీ డాక్టర్ శోభారాజు వివరించారు. వైఖానసాగమ చార్య, పెద్దింటి వెంకటభాస్కర, సత్యనారాయణాచార్యులు నిర్వహణలో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావడంతో పాటు శిఖర ప్రతిష్ట, అభిషేకాది విశేష కార్యక్రమాల దృష్ట్యా దాతలు ముందుకు వచ్చి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేలా సహకరించాలని కోరారు.

## మచ్చబొల్లాంలో ఓబిసి సామాజిక సమావేశం



సమావేశంలో ప్రసంగిస్తున్న రాధేశ్యామ్

అల్వాల్, మార్చి 27 ప్రభాతవార్త: మచ్చ బొల్లారంలో బుధవారం ఓబిసి సమాజిక సమావేశం జరిగింది. తెలంగాణా రాష్ట్ర ఓబిసి మోర్చా ఇన్‌చార్జ్ రాధే శ్యామ్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఆందిస్తున్న పథకాలకు సంబంధించి రాధేశ్యామ్ అవగాహన కల్పించడం జరిగింది. విశ్వకర్మ యోజన ముద్ర లోన్స్ ద్వారా 18 చేతి వృత్తులు వారు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. చేతి వృత్తులు వారికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బ్యాంకు రుణాలు ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు సుజాత, జిల్లా ఓబిసి అధ్యక్షుడు మురగేష్, నందనం దివాకర్, దండుగుల వెంకటేష్, మల్లిఖార్జున్ గౌడ్, శంకర్, పద్మిని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ పున:నిర్మాణ పనులు



వడ్డేపల్లి రాజేశ్వరరావును సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజు కాలనీలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, దుర్గామాత ఆలయ పున: నిర్మాణ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొని బుధవారం ప్రసన్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంత నిలయాలని అన్నారు. ఆలయానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, కంటెస్టెడ్ కార్పోరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటసేనారెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, సూర్యప్రకాష్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్టు

మొదటి పేజీ తరువాయి..

చెందిన దండుగుల మల్లేష్ (36) అతని భార్య దండుగుల లక్ష్మీ అలియాస్ లలిత (35)లు వీరిద్దరూ గత కొన్నేళ్ళుగా వి వాహేతర సంబంధంతో ఒక్కటయ్యారు. వృత్తిరీత్యా కూరగాయల వ్యాపారం పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కావడంతో వచ్చే ఆదాయం సరిపోక దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. ఈ నెల 22న కుత్బుల్లాపూర్‌లోని జయరాం నగర్ కల్లు కంపౌండ్ వద్ద కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన లింగిత భూదేవి (61) అనే వృద్ధురాలు స్థానికంగా రోడ్డు పక్కన రోటీలు చేసుకొని జీవనం పొందుతుంది. భూదేవితో కల్లుకంపౌండ్‌లో మాటలు కలిపి కల్లు తాగించి జవహర్‌నగర్‌లో తమకు రెస్టారెంట్‌లో రోటీలు చేసేందుకు పనిమనిషి కావాలని రోజుకు రూ. 3000 ఇస్తామని వృద్ధురాలిని నమ్మబలికించి, తమ వెంట తెచ్చుకొన్న తన స్నేహితుడికి సంబంధించిన ఏపీ 09 ఆర్ 5955 నంబర్ గల హోమిని వ్యాన్‌లో ఎక్కించుకుని జవహర్‌నగర్‌కు బయల్దేరారు. మార్గం మధ్యలో మరో వైన్స్ షాప్ వద్ద మద్యం తీసుకొని వృద్ధురాలికి తిరిగి తాగించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న వృద్ధురాలిని నిర్మానుష్యమైన ప్రాంతానికి తీసుకెళ్ళి వృద్ధురాలి మెడ, చెవులు, కాళ్ళకు, చేతులకు ఉన్న బంగారు, వెండి ఆభరణాలను లాక్కొని వృద్ధురాలిని అక్కడే వదిలేసి వెళ్ళారు. మద్యం మత్తులో నుండి ఆలస్యంగా తేరుకున్న వృద్ధురాలు తాను మోసపోయాననని గమనించి ఈ నెల 24న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కుత్బుల్లాపూర్ కల్లు కంపౌండ్ వద్ద ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా హోమిని వ్యాన్ నంబర్ చేజిక్కించారు. దీని ఆధారంగా నిందితులు ఉన్న చోటును నేరుగా వారి ఇంట్లోనే పట్టుకొని దొంగలించిన 1.4గ్రాముల బంగారు చెవికమ్మలు, 1 గ్రాము రెండు గోల్డ్ నోస్‌పిన్‌లు, 13 తులాల వెండి చీలమండలు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా నిందితులిద్దరు గతంలో వీరిపై తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పాత నేరస్తులుగా తేల్చారు. ఈ సమావేశంలో పేట్ బషీరాబాద్ ఎస్‌హెచ్‌ఓ కె.విజయవర్ధన్, డిఐ టి.నర్సింహరాజు, డిఎస్ఐ సి.నర్సింహులు సిబ్బంది పాల్గొన్నారు.



## హిమ్మత్‌పుర రహదారిలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

చార్మినార్, మార్చి 27 ప్రభాతవార్త : పాతబస్తీ హిమ్మత్‌పుర రహదారిలో గుర్తు తెలియని పడి ఉన్న ఓ వ్యక్తి మృత దేహాన్ని హుస్సేనీఆలం పోలీసులు కనుగొన్నారు.ఎస్ఐ నవీన్ కథనం ప్రకాం.. హిమ్మత్‌పుర రహదారిలో గుర్తు తెలియని 60 సంవత్సరాల వయస్సు గల ఓ వ్యక్తి మృత దేహం పడి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియని ఆ వ్యక్తి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.మృతి చెందిన వ్యక్తి ముస్లిం అయి ఉండ వచ్చునని పోలీసులు భావిస్తున్నారు.చనిపోయిన వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యులు 8712661284 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి.ఈ కేసును హుస్సేనీ ఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఐపిఎల్ సందడి

మొదటి పేజీ తరువాయి..

అభిమానులు ఫ్లైఎత్తున ఆరెంజ్ కలర్ టీషర్ట్స్ ధరించి సన్‌రైజర్స్ నినాదాలు చేస్తూ స్టేడియంలోకి ప్రవేశించారు. ఈమ్యాచ్ చూడాటానికి పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తరలివచ్చారు. అలాగే అభిమాన క్రికెటర్ల ఆటను చూసి ఆస్వాదించాలనే కోరికను కొంతమంది ఆసరాగా చేసుకుని దందాకు తెరలేపారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో ఐపిఎల్ టికెట్లను బ్లాక్‌కో అమ్మారు. హెచ్‌సిఏ కాంప్లిమెంటరీ పాస్‌లను బ్లాక్‌లో అమ్ముతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.

## కంటోన్మెంట్ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ శ్రేణులు



తెలంగాణ భవన్‌లో కంటోన్మెంట్ బిఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో భాగంగా బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో కారో ్పరేషన్ మాజీ చైర్మన్లు మన్నె క్రిషాంక్, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెల నాగేశ్, మోండా డివిజన్ మాజీ కారో ్పరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సుబ్రమణ్య స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ చొల్లేటి రమేశ్, బిఆర్ఎస్ నాయకులు రేపాల వెంకటేశ్వర్లు, పి.కిరణ్, దేవుపల్లి శ్రీను, నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## సిఐ, ఎస్, కానిస్టేబుల్ సస్పెండ్

పోలీసులు వారితో ర్యాష్‌గా మాట్లాడారు.ఈ విషయాన్ని వారు నగర పోలీస్ కమిషనర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన నగర పోలీస్ కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి బండ్లగూడ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సాకీర్ అలీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ రమేష్‌లను సస్పెండ్ చేశారు.

## సామాజిక న్యాయం కోసం జైస్వరాజ్ పార్టీకి మద్దతు తెలుపండి

**జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ రావు గౌడ్**



మాట్లాడుతున్న జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ రావు గౌడ్, అభ్యర్థి థామస్

మెట్టుగూడ, మార్చి 27 ప్రభాతవార్త: సామాజిక న్యాయం,పేదలకు అండగా ఉండేందుకు జైస్వరాజ్ పార్టీకి మద్దతు తెలుపాలని పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ రావు గౌడ్, సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్‌జె థామస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మెట్టుగూడలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస రావు గౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో హుమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ప్రసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక వేత్త జైస్వరాజ్ పార్టీ అభ్యర్థిగా ఆర్ ఎస్ జె థామస్‌ను ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి థామస్‌కు ఉన్న సేవాదృక్పథాన్ని పరిగణలోకి తీసుకొని పార్టీలోకి ఆహ్వానించి ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు. సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు తమ పార్టీ పనిచేస్తుందని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా రాష్ట్రాల్లో పార్టీ తరుపున ఎంపి ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పారు. ఏపీలో అసెంబ్లీ స్థానాలకు,పార్లమెంట్ స్థానాలతో పాటు తెలంగాన రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయనున్నట్లు చెప్పారు. సామాన్య ప్రజల సమస్యలను మరింత పరిష్కరించాలంటే రాజకీయాల ద్వారనే సాధ్యమని భావించి జై స్వరాజ్ పార్టీలో చేరానని థామస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల ప్రధాన కార్యదర్శి పరుష రాములు గౌడ్, మార్ల ఆంజనేయులు తధితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రజా అలీ మీర్జా

చార్మినార్, మార్చి 27 ప్రభాతవార్త : మైనార్టీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా అన్నారు.పాతబస్తీ డబీర్‌పురకు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,డబీర్‌పుర డివిజన్ బిఆర్ఎస్ కంటెస్ట్ కార్పొరేటర్ రజా అలీ మీర్జా (అమ్జద్),అక్తర్ బేగంతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమీర్ వలి ఉల్లా పాతబస్తీ నూర్‌ఖాన్‌బజార్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు రజా అలీ మీర్జాకు పార్టీ కండువా కప్పి పార్టీలోకీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రజా అలీ మీర్జా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఇంఛార్జి షేక్ అర్షాద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అస్గర్ అలీ బేగ్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రవి రాజ్,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్,రిజ్వాన్ అమేర్ అలీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలు నేలమట్టం



గండిపేట మండలం పుప్పాలగూడ సర్వే నెంబర్ 290.లో వెలిసిన అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేస్తున్న రెవెన్యూ అధికారులు

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : గండిపేట మండలం పుప్పాలగూడ సర్వే నెంబర్ 290.లో వెలిసిన అక్రమ నిర్మాణాలను బుధవారం రెవెన్యు అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో కబ్జాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడమే మా తొలి ప్రాధాన్యత అని తెలిపారు. గండిపేట మండలంలోని ఏ ప్రాంతంలో అయినా ప్రభుత్వ భూములు కబ్జాలు జరిగితే వెంటనే స్థానికులు మా దృష్టికి తీసుకు రావాలని, మాకు సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములలో ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు చేపట్టడానికి, భావి తరాల అవసరాలు తీర్చడానికి ఉపయోగించుకోవాల్సి ఉంటుందన్నారు. భూముల ధరలు పెరిగాయని కబ్జాలకు తెగబడితే కటకటాల పాలు కావాల్సి ఉంటుందని, కబ్జాదారులపై మేమున్నంత వరకు ఉక్కుపాదం మోపుతామని తహాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## నిబంధనలకు విరుద్ధంగా వైద్యం.. ఇద్దరు ఆర్ఎంపీ వైద్యులపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్ సెంటర్‌లో ఆర్ఎంపీ వైద్యులు నిబంధనలకు విరుద్ధంగా ఎంబీబీఎస్ డాక్టర్లు అందించే వైద్యాన్ని అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆ ఇద్దరిపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ సిహెచ్.హన్మంతరావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుండ్లపోచంపల్లిలోని వసంత్ ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్ నిర్వాహకుడు గిరినార్‌తో పాటు అదే ప్రాంతంలోని మరో ఆర్ఎంపీ వైద్యురాలు కవిత శ్రీ కృష్ణ మెడికల్, జనరల్ స్టోర్ ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్ పేరుతో తమ క్లీనిక్ సెంటర్‌లో రెండు పడకలను ఏర్పాటు చేసి వారి పరిజ్ఞానానికి మించి ఎంబీబీఎస్ వైద్యులు అందించే వైద్యాన్ని ప్రజలకు అందించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కాగా ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు క్లీనిక్‌లను టిఎస్ఎంసీ బృందంతో కలిసి పరిశీలించగా నిజమని తేలడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపిని గెలిపించేందుకు కార్యకర్తలు చురుకుగా పనిచేయాలి : కిషన్ రెడ్డి



మోండా మార్కెట్‌లో కార్నర్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, మార్చి 27 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి హా ట్రిక్ సాధించేందుకు కార్యకర్తలు, నాయకులు చురుకుగా పనిచేయాలని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మోండా డివిజన్‌లోని నాలా బజార్‌లో బిజెపి తలపెట్టిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కారో ్పరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు రామారావు, శ్రీనివాస్, రవిచంద్ర, రమేశ్, సతీష్, కొంతం నరేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాలా బజార్‌లో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మణికొండలో మంచినీటి సమస్య రాకుండా చూడాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్**



మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్యపై ఆరా తీస్తున్న రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో ఈ వేసవి ముగిసేంత వరకు మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశించారు. బుధవారం జల మండలి అధికారులు, మున్సిపల్ అధికారులతో మంచినీటి సమస్యపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం నాగులమ్మ దేవాలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతిమాసింగ్ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలో నీటి సమస్య ఏర్పడుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని తెలిపారు. జల మండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేసి మంచినీటి సమస్య తలెత్తకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్, డిఇ దివ్యజ్యోతి, జల మండలి జిఎం రవీందర్‌రెడ్డి, డిజిఎం శ్రీనారాయనణ, మేనేజర్ స్ఫూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌జిల్లా ఘరానా దొంగ అరెస్టు..రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్, సిఐ సీతయ్య, క్రైం ఎస్ఐ కోటేశ్వరరావు

చిక్కడపల్లి, మార్చి 27ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీకి గురైన వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ ఘరానాదొంగను చిక్కడపల్లి క్రైం పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. చిక్కడపల్లి పోలీసు సబ్‌డివిజన్ ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్ బుధవారం సాయంత్రం ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, క్రైం ఎస్ఐ కోటేశ్వరరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన చాగంటి పవన్ తిరుమలేష్ విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి మద్యం,గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. ఖరీదైన వాహనాలను దొంగిలించడం, దృష్టిమళ్లించి నేరాలకు పాల్పడడం అలవాటుగా మార్చుకున్నాడు. ఈ క్రమంలోనే గుంటూరు, వైజాగ్, వరంగల్, నల్లగొండ, ప్రకాశం, హైదరాబాద్ తదితర నగరాలు, జిల్లాల్లో అతడిపై కేసులు నమోదైయ్యాయి. ఇటీవలే జైలు నుంచి విడుదలైన అతను బుధవారం చిక్కడపల్లి పిఎస్ పరిధిలో చోరీకి గురైన వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అతన్ని క్రైం పోలలీసులు పట్టుకుని విచారించగా చేసిన నేరాలను అంగీకరించాడు. వెంటనే అతడిని అరెస్టు చేసి నాంపల్లి క్రిమినల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా అతడికి 14 రోజుల జ్యూడీషయల్ కస్టడీ విధించారు.


### PUBLIC NOTICE

The General Public is hereby informed that my client a reputed Small Finance Bank decided to grant loan to M/s. S.M. Traders represented by Syed Mustafa Quadri, S/o Syed Azmathullah Quadri, aged about 37 years, Occ: Business, R/O H.No.2-3-48/A/1, Quadri Bagh, Amberpet, Hyderabad, on his approaching my client claiming as the owner of below mentioned schedule of property purchased through Sale Deed Doc. No.1648/2024 dated 20.01.2024 registered before SRO, Azampura, from (1) Syed Abdul Samad (2) Syed Mushtaq Uddin Samad (3 ) Syed Uzair Uddin Samad (4) Abdul Sattar (5) Zaheda Fatima (6) Kauser Jahan and (7) Maiam Zeeshan through Wynds Infra Builders ad VIF Infra & Projects Private Limited (Joint Development Agreement cum GPA holders vide Doc. No. 442/2022 dated 20.01.2022 registered before SRO, Azampura). Vendor No.4 Abdul Sattar being owner to the extent of 340 Sq.Yds declared that he conveyed through oral Hiba 170 Sq.Yds out of 340 Sq. Yds to his wife (Vendor Nos.5,6&7) but no record produced with regard to said transfer to his wife and children.

Any person/s, Financial Institutions, Banks having right, title, objections or claims in respect of the schedule of property shall submit their claims **within 7 days** from the date of publication to the undersigned along with documentary evidence and no claims shall be entertained thereafter.

**SCHEDULE OF PROPERTY**

All that the Flat No.301 , in third Floor Of the building known as "Wynds Serenity" With Plinth Area Of 1403 Sft, Along with One Car Parking, together with Undivided Share Of Land admeasuring 25.08 Sq.Yds., Out of Total Land admeasuring 1251.00 Sq. Yds., In the premises bearing Municipal Nos.16-9-749/36,16-9-749/36/A,16-9-749/36/A/1, 16-9-691/A/1/A,16-9-691/A/1, Situated at Old Malakpet, Hyderabad, T.S. and bounded as follows:- **Boundaries of Entire Land:** NORTH: 20' Wide Road; SOUTH: 24' Wide Road; EAST: Neighbour's House; WEST: Neighbour's House. **Boundaries of Flat:** North: Open to sky; South: Flat No.302 , Corridor, Lift & Staircase; East: Open to sky; West: Open to sky;

Sd/-
**Dr. C.S. CHAKRAVARTHY**
**ADVOCATE**
Ground Floor, H.No.16-11-16/T/4, "Master's Nilayam", West Prashanth Nagar, Moosarambagh, Hyderabad – 500 036.
**Phone: 9391046708, 7901240898**

**IN THE COURT OF THE HON'BLE FIRST SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.**
**E.P.No.100 of 2017**
**In**
**O.S.No.1112 of 2016**

**Between**
K. Vijayalakshmi (died per L.Rs.)
K. Satyanarayana and others ...**Decree Holders**
**And**
Belde Neelima ...**Judgment Debtor**
**To**
Belde Neelima W/o Belde Venkatesham R/o H.No.14-5-199, Chudi Bazar, Hyderabad -500002, Shop No.40 in the complex popularly known as 21st Century Complex bearing No.5-8-112 to 173 ,situated at Nampally, Opp: Intermediate Board, Hyderabad-500001 Present address: H.No.1-5-335/4/A, Road No.6, New Maruti Nagar, Kothapet, Hyderabad-500035.

The general public is informed that DHRs/LRs/Plaintiffs filed above E.P. No.100 of 2017 for recovery of amount of Rs.14,41,302/- . As per the orders of this Hon'ble Court in the above E.P. passed orders for public auction of the schedule property will be conducted in the City Civil Court Building, Diwan Devidi, Hyderabad. The public auction will be held on 10-04-2024 at 1.00 P.M.on the basic value of the schedule property Rs. 40,00,000/-. All the persons who are interested can participate in the public auction to be held on 10-04-2024 to be conducted at City Civil Court Building complex, Diwan Devdi, Hyderabad. Kindly meet the Central Nazarath or DHRs/Plaintiff's counsel to know about the sale conditions.

**E.P. SCHEDULE PROPERTY**

All that the ground floor shop No.40 in the complex popularly known as 21st Century Complex bearing H.No. 5-8-112 to 173 with a built up area of 260 Sq.Ft together with proportionate undivided land of 5 (five) Sq.yards situated at Nampally, Opp: Intermediate Board, Hyderabad bounded on: North: Shop No.4, South: Open corridor, East: Open corridor, West: Shop No.45 belongs to JDR.

**A. KARUNAKAR RAO**
**Advocate (TS 650 of 1985)**
H.No. 10-161/3, Plot No.47,P.V.N. Colony, Malkajigiri, Hyderabad-500047
**Mobile:9849647882**

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సామ రమణారెడ్డి



సిఎం రేవంత్‌రెడ్డిని సత్కరిస్తున్న రమణారెడ్డి తదితరులు

**సైదాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి బుధవారం తన అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, రమణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రమణారెడ్డి మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్‌రెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితామహేందర్‌రెడ్డిని గెలిపించు కుంటామన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో రమాకాంత్, బెక్కెం లక్ష్మినారా యణ, ఖాదర్, మెట్టు వెంకట్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, జమీల్, ఐలేష్, గంగబాబు, సుదర్శన్, మల్లేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల బాధితులకు ఉప్పల్‌లో చికిత్స



గొడవలో గాయపడిన వ్యక్తులకు చికిత్స చేస్తున్న డా.శిల్పారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** చెంగిచెర్లలో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో గాయపడిన వ్యక్తులకు ఉప్పల్‌లోని శ్రీధ ఆసుపత్రిలో చికిత్స అంది స్తున్నారు. బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షుడు డా.మేకల శిల్పారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బాధితులకు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చెంగిచెర్లలో జరిగిన ఘటనపై ప్రభుత్వం స్పందించాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితుల తరపు న బిజెపి పోరాటం తీవ్రతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎస్వీ కృష్ణప్రసాద్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎస్వీ.కృష్ణప్రసాద్

**ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కుడు ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి ఎస్వీ.కృష్ణాప్రసాద్ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఎస్వీ.కృష్ణప్రసాద్ బుధవారం ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎస్వీ కృష్ణప్రసాద్ తెలిపారు. కృష్ణప్రసాద్‌తో పాటు చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణరెడ్డి, ఎల్బీనగర్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ మెంబర్ మల్లారం శాలిని, గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు సునీల్‌బాబు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు వెలగ చంద్రశేఖర్, చంపపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆరే కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరారు.


## జిల్లెలగూడలో వైభవంగా సాగుతున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



చండీపారాయణం చేస్తున్న పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ ప్రధాన రోడ్డులో పునర్నిర్మాణం జరిగిన శ్రీ పోచమ్మ దేవాలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 4 రోజుల పాటు తలపెట్టిన ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు బుధవారం శ్రీ లక్ష్మీ గణపతి ఆరాధన, మంటప స్థాపిత దేవతా యంత్రం మంత్ర అను ష్ఠానం, శ్రీ లలితా చండీ పారాయణం, రుద్ర హవనం, పంచసూక్త శ్రీ దేవి చండీ హవనములు నిర్వహించారు. వైదిక నిర్వహణ పూజారి గంటంబొట్ల వెంకట రమణ శర్మచ కన్నయ్య రాఘవేంద్రల ఆధ్వర్యంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ కార్యవర్గానికి చెందిన నాయకులు, పలువురు గ్రామస్తులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం అధ్యక్షుడిగా భరత్



భరత్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, మార్చి 27 ప్రభాతవార్త:** భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం అధ్యక్షుడిగా మూసారాంబాగ్‌కు చెందిన ఎ.భరత్ నియమితులయ్యారు. డివిజన్ కార్పొరే టర్ బొక్క భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆమె నివాసంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భరత్‌కు పుష్పగుచ్చాలు అందజేసి సన్మానిం చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపిలో కష్టపడి పని చేసేవారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనం తరం భరత్ మాట్లాడుతూ భాగ్యనగర్ జిల్లా పరిధిలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క మదుసూదన్‌రెడ్డి, యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, సంతోష్, దినేష్, మనోజ్, రోహన్, విశాల్, మల్లేష్ తదితరు లు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ నిర్వాకంతో ముక్కలైన గడ్డిఅన్నారం మార్కెట్ : మల్‌రెడ్డి రామ్‌రెడ్డి



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల సుభిక్షంగా ఉన్న గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ ముక్కలై వేలాదిమంది ఉపాధిని దెబ్బతీసిందని రాష్ట్ర రోడ్డు రవాణా అభివృద్ధి డెవలప్మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము జీవనోపాధి కోల్పోతు న్నామని కొత్తపేటకు చెందిన పండ్ల వ్యాపారులు బుధవారం ఆయనను కలిసి తమ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపేట హోల్‌సేల్ పండ్ల మార్కెట్‌ను బాటసింగారంకు తరలించగా చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటే గత వారం నుండి ట్రాఫిక్ కారణంగా పోలీసులు విక్రయదారులను ఖాళీ చేస్తున్నడంతో తాము జీవనో పాధి కోల్పోతున్నామని రామ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పండ్ల మార్కెట్ తరలించడంతో పండ్లు పండించే రైతులు సరుకులు విక్రయించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మార్కెట్ బాటసింగారం తరలించడంతో చిరువ్యాపారుల పరిస్థితి దుర్భరంగా తయారై కుటుంబపోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 3 సంవత్సరాలుగా ట్రేడర్స్, రైతులు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వం లో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన ప్రజాపాలన అని చిరు వ్యాపారస్తులను అన్ని విధాలుగా ఆదుకొంటామని అన్నారు. అధికారులతో మాట్లాడి సమీప కాలనీ వాసులు, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని రాంరెడ్డి హామీ ఇచ్చారు.

## చేవెళ్ళ నుండి రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం: ఎర్రబెల్లి అరుణాదేవి



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎర్రబెల్లి అరుణాదేవి తదితరులు

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఎర్రబెల్లి అరుణాదేవి తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం క్యాంపు ఆఫీస్‌లో జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశా నికి ఆమె పలువురితో కలిసి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కాంగ్రెస్ అభ ్యర్థి విజయమే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రంగరాజు యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


## కారణజన్ముడు కెసిఆర్ సిడి అవిష్కరణ




కారణజన్ముడు కెసిఆర్ సిడి అవిష్కరిస్తున్న మాజీ మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** కారణజన్ముడు కెసిఆర్ పేరుతో తయారు చేసిన సిడిని బుధవారం మాజీ మంత్రి కేటిఆర్ అవిష్కరించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దండెం నరేందర్ రాసి, పాడిన ఈ సిడిని వారు అవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ తెలంగాణలో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు కనిపిస్తున్నాయని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, పార్టీ కోసం పనిచేసిన వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు జంపాల్ రెడ్డి, సాయికుమార్, భూపతి, అశోక్, నరేష్, రాజ్‌కుమార్, బాలనరసింహా, రమేష్, భూపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి అండగా దండెం రాంరెడ్డి దంపతులు



వధువుకు పుస్తెమట్టెలు, పట్టువస్త్రాలు అందిస్తున్న రాంరెడ్డి దంపతులు

**హయత్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు లేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డి దంపతులు పుస్తెమట్టెలు, పట్టువస్త్రా లు అందించి ఉదారత చాటుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గండిచె రువు గ్రామానికి చెందిన అనూష తల్లితండ్రులు మోడం సంతోష, బాలరాజు గౌడ్‌లు మృతిచెందారు. ఆమె వివాహం ఏప్రిల్ 4న జరగనుంది. నిరుపేద కుటుంబానికి చెందిన అనూష దండెం రాంరెడ్డి, ఆయన భార్య మాధవిలను సంప్రదించగా సహృదయంతో వారు ఆమెకు పుస్తెమట్టెలు, పస్టు వస్త్రాలను ఆమెకు అందించి దీవించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి దంపతులు మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ఎల్లవేలలా సిద్ధంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అనూష బంధువులు దానయ్యగౌడ్, కందుకూరి మల్లారెడ్డి, రాంబాబు, సత్యనారాయణ, అంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## వ్యాపారులు ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేయాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా వ్యాపారస్తులు శ్రద్ధ వహించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి కొత్తపేట ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై చిరు వ్యా పారాలు చేసే వ్యాపారస్తులు బుధవారం ఎమ్మెల్యేలు కలిసి వారి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత వారం రోజులుగా తమ వ్యాపారాలను కొనసా గనివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని దీంతో తమ పరిస్థితి దయనీ యంగా మారిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రధాన రహదారి పక్కన వ్యాపారం చేసుకోవడం వల్ల కాలనీవాసు లు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చిరు వ్యాపారస్తులు కూడా అర్థం చేసుకుని ఎవరికీ ఇబ్బంది కలగకుండా తమ వ్యాపారాలను చేసుకోవా లని సూచించారు. ఈ విషయమై ట్రాఫిక్ పోలీస్ అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పావనీరెడ్డి



సిఎం రేవంత్‌రెడ్డి, ఎంపిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ పావనీ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజక వర్గం ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుం దని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన నడుస్తుందని, సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలులోఅన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లిందని పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పలువురు పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సనాతన వేదాంత జ్ఞాన సభలు

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోని ఎస్‌పిఆర్ కన్వెన్షన్ (యూనిట్ ఆఫ్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్)లో గత మూడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు బుధవారం ఘనంగా ముగిసాయి. కన్వెన్షన్ యాజమాన్యం సామల రంగారెడ్డి సహకారంతో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, సద్గురు శ్రీ మళయాళ స్వామి భక్త బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సనాతన వేదాం త జ్ఞాన సభలు వైభవంగా జరిగాయి. సర్వ సభా సంచాలకులైన ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి పూజ్యశ్రీ పరిపూర్ణానందగిరి స్వామి వారి పర్యవేక్షణలో జరిగిన ఈ ఆధ్యాత్మిక సభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరయ్యారు. ముగింపు రోజు దేవీ ఉపాసకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో భక్తులచే సామూహిక చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జగద్గురు పుష్పగిరి శంకరాచార్యుల మహా సంస్థాన పీఠాధిపతి విద్యా నృసింహ భారతీ స్వామి వారు భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఉపన్యాసం తర్వాత పరిపూర్ణానందగిరి స్వామి ఆయనను శాలువాతో సన్మా నించి జ్ఞాపికను అందజేశారు. పరిపూర్ణానందగిరి స్వామి ముగింపు ఉపన్యా సంలో గత మూడు రోజుల పాటు జరిగిన సభలను విజయవంతం చేసిన వారికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సభలో తెలంగాణ రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, టూరిజం మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సామల ప్రవీణ్‌రెడ్డి, సూరిశెట్టి శ్రీనివాస్, పూజ్యశ్రీ అభిషేక చైతన్య



పుష్పగిరి పీఠాధిపతి విద్యానృసింహ భారతీ స్వామిని సన్మానిస్తున్న వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి

స్వామి, అప్రమేయానందగిరి స్వామి, అసంగానందగిరి స్వామి, వేదాంత జ్ఞాన మహాసభల అధ్యక్షుడు సరాబు లక్ష్మణగుప్త, బొప్పన కృష్ణప్రసాద్, కన్వీనర్ కాశెట్టి పాండుగుప్త, దయాకర్‌గుప్త, రెడ్డిశెట్టి చంద్రశేఖర్‌రావు, లింగా ప్రకాశ్‌గుప్త, కె.వెంకటేశ్మేరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి : మహేందర్‌రెడ్డి



కాంగ్రెస్ నేతలతో బేటి అయిన మాజీ మంత్రి పి.మహేందర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నా రు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులతో కలిసి పలువురు పార్టీ నేతలు బేటి అయ్యారు. అనంతరం మాజీ మంత్రి పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు.ఎన్నికల్లో తీసుకోవాల్సిన అంశాలపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ దేవాలయంలో నేడు సంకటహార చవితి మహోత్సవాలు

**వనస్థలిపురం, మార్చి 27 ప్రభాతవార్త :** శ్రీ గణేష్ దేవాలయం ఎన్‌జిఓ కాలనీ, వనస్థలిపురంలో గురువారం సంకటహర చవితి సందర్భంగా ఉ. 7.30 లకు గణపతికి అభిషేకం, అర్చన, ఉ.10.00 లకు గణపతిహోమం, సా.7.00లకు సంకటహార గణపతికి విశేష అభిషేకం, అర్చన, నివేదన, హారతి, మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ ఉంటుందని ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యదర్శి సోమయాజులు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎంవిఎస్ఆర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ మృతి

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** నాదర్‌గుల్ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. శుభకార్యం నిమిత్తం ఆదివారం కాజీపేట వెళ్ళిన ఆయన అక్కడ రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన మృతి చెందారు. ఆయన మరణవార్త తెలియడంతో నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్ కాలేజీలో విషాద ఛాయలు అలముకున్నాయి. కాలేజీ సిబ్బంది, విద్యార్థులు ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసి సంతాపం తెలిపారు.

## మల్కాజిగిరిలో ఈటెలను గెలిపించి ప్రధాని మోడీకి కానుకగా ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు

**మల్కాజిగిరి, మార్చి 27 ప్రభాత వార్త :** రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని రాష్ట్ర బిజెపి మీడియా కన్వీనర్ కప్పర ప్రసాద రావు, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కే సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి పద్మా వతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా రాష్ట్ర మంత్రిగా ఈటెల రాజేందర్ చేసిన పనితనానికి నిదర్శనంగా మల్కాజిగిరిలో నేను ఎంపీగా గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు దేశ ప్రజలతోపాటు ప్రపంచ దేశాలు ప్రధాని మోడీ కీర్తిని కొనియాడుతున్నాయని, మోడీ పదేళ్ల పాలన మన ముందు అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. అందుకే ఎవరికి వారు మోడీకి మద్దతు పలికి మళ్ళీ ఆయననే ప్రధాని చేయాలని భావిస్తున్నా రని అందులో భాగంగా మల్కాజిగిరి నుంచి ఈటెలను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి : బాబు శ్రీనివాస్

**మలక్‌పేట, మార్చి 27 ప్రభాతవార్త:** దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పా టు చేయాలని గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబు శ్రీనివాస్ పేర్కొ న్నారు. బాబు శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ ఒబిసి వైస్ ఛైర్మన్ చౌకి రవికుమా ర్, పోచమ్మ దేవాలయ ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డిలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ రామచంద్రస్వామి ఆలయం, మల్లికార్జున ఆలయం, రేస్ కోర్సులోని హను మాన్ దేవాలయం, శ్రీ పోచమ్మ దేవాలయాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు. దేవాలయాలవద్ద ప్రమాదాలు జరగకుండా వెంటనే సం బంధిత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని బదిరుల వాకింగ్ పా ర్కులో మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుండడం తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ బ్యాంక్ కాలనీలో కమిషనర్ ఆంజనేయులు పర్యటన



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న డిసి అంజనేయులు తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం డిసి అంజనేయులు పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. డిసి అంజనేయులుతోపాటు శానిటరీ డిఇ చందన, శానిటరీ సూపర్‌వైజర్ కె.సుదర్శన్ తదితరులు బ్యాంక్ కాలనీ, ధర్మపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో ముచ్చటించారు. ఇంటి యజమానులు నీటిని వృధా చేస్తూ మంచినీటితో వాహనాలు, ప్రాంగణాలు శుభ్రం చేస్తున్నారని, నీటిని వృధా చేయవద్దని సూచించారు. మంచినీటిని రోడ్డుపైవదిలివేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మపురి కాలనీలో జివిపి పాయింట్ తొలగించాలని స్థానికులు విన్నవించారు. కాలనీ లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం హబ్సిగూడ నందనవనం కాలనీలో ఒక అపార్ట్‌మెంట్‌లో ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమకోసం ప్రభుత్వం కృషి

**మలక్‌పేట, మార్చి 27 ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి చిన్నారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంతో తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఒబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభినందనలు తెలుపడానికి విచ్చేసిన స్వతంత్ర సమర యోధుడు పోల్కం యాదగిరిని మాజీ మంత్రి చిన్నారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేరు కులాన్ని గుర్తించి మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మేరు కులస్తులను ఎమ్మెల్సీలుగా, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజాపాలన

**వనస్థలిపురం, మార్చి 27 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డిని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కలి మధుకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డికి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించడం సంతోషకరమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యం లో కొనసాగుతున్న ప్రజాపాలనకు సబ్బండ వర్గాల ప్రజలనుండి విశేష స్పందన లభించడం హర్షణీయమన్నారు.